

13 నుంచి మావుళ్లమ్మ ఉత్సవాలు

భీమవరం రూరల్: భీమవరం మావుళ్లమ్మ అమ్మవారి 59వ జాతర మహోత్సవాలు ఈ నెల 13వ తేదీ నుంచి ఫిబ్రవరి 10వ తేదీ వరకూ నిర్వహిస్తున్నట్లు నీరుళ్లి, కూరగాయ, పండ్ల వర్తక సంఘం, ఉత్సవ కమిటీ సభ్యులు తెలిపారు. బుధవారం జరిగిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. 13వ తేదీ మధ్యాహ్నం అమ్మవారి గ్రామోత్సవాన్ని ఎంఎల్‌ఎ గ్రంధి శ్రీనివాస్ ప్రారంభిస్తారని, సాయంత్రం మున్సిపల్ కమిషనర్ ఎస్.శివరామకృష్ణ ఉత్సవాలను ప్రారంభిస్తారని తెలిపారు. ఈ ఏడాది సుమారు రూ.90 లక్షలతో ఉత్సవాలను నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ నెల 26న సినీనటి ఆమని సువర్ణ కంఠా భరణంతో, 29న జెడి చక్రవర్తిని సువర్ణ హస్త కంకణంతో సత్కరించనున్నామని తెలిపారు. ఫిబ్రవరి 10వ తేదీన అన్న సమారాధన నిర్వహిస్తామని తెలిపారు. అనంతరం ఉత్సవాల బ్రోచర్‌ను ఆవిష్కరించారు. కార్యక్రమంలో నీరుళ్లి కూరగాయ పండ్ల వర్తక సంఘం, ఉత్సవ కమిటీ సభ్యులు కాగిత వీర మహంకాళీరావు, తటవర్తి ఏడుకొండలు పాల్గొన్నారు.

ఉప్పు కయ్యలు.. వరి పొలాలు..!

నిడమర్రు మండలంలో పరిస్థితి దారుణం

ఉప్పునీటి రొయ్యసాగుతో చౌడుబారిన వరి పొలాలు

పంట కాలువల్లోకి యథేచ్ఛగా ఉప్పునీరు విడుదల

కొల్లేరును ఆనుకుని ఉన్న వేలాది ఎకరాల వరిపొలాలు నాశనం

రబీ నాట్లు వేయకుండా బీడుగా భూములను వదిలేస్తున్న రైతులు

తమకు న్యాయం చేయాలని రైతుల వేడుకోలు




ఉప్పునీటి ప్రభావంతో దెబ్బతిన్న వరిపైరు

ప్రజాశక్తి - ఏలూరు ప్రతినిధి

నిబంధనలకు విరుద్ధంగా సాగవుతున్న ఉప్పునీటి రొయ్యల సాగుతో పచ్చని పంట పొలాలన్నీ బీడు భూములుగా మారుతున్నాయి. ఉప్పునీరు చేరి భూములన్నీ చౌడుబారడంతో నాట్లు నాటినా పనికిరాకుండాపోతున్నాయి. దీంతో మొన్నటి వరకూ ఎకరాకు 50 బస్తాల దిగుబడి వచ్చే వరి భూములను సైతం రైతులు బీడుగా వదిలేయాల్సిన పరిస్థితి నెలకొంది. రెండు జిల్లాల్లోనూ అనేక మండలాల్లో ఈ పరిస్థితి ఉన్నప్పటికీ నిడమర్రు మండలంలో మాత్రం పరిస్థితి దారుణంగా తయారైంది. ఉంగుటూరు నియోజకవర్గంలోని నిడమర్రు, ఉంగుటూరు, భీమడోలు వంటి మండలాలతోపాటు ఆకివీడు వంటి అనేక మండలాల్లో కొల్లేరును ఆనుకుని ఉన్న భూముల్లో వరిసాగు సాగుతోంది. కొల్లేరును ఆనుకుని భూములు వర్షాకాలం ముంపునకు గురయ్యే పరిస్థితి ఉండటంతో రైతులు కేవలం రబీసాగు మాత్రమే చేపడతారు. ఇప్పుడు ఆ పరిస్థితీ లేకపోవడంతో రైతులు లబోదిబోమంటున్నారు. రెండు జిల్లాల్లోని పలు మండలాల్లో కొల్లేరును ఆనుకుని వేలాది ఎకరాల పంట భూములు ఉన్నాయి. అభయారణ్యం కారణంగా ఈ భూముల్లో చేపల చెరువుల తవ్వకాలకు అనుమతులు లేవు. దీంతో రైతులు ఈ భూముల్లో వరిసాగు మాత్రమే చేస్తుంటారు. ఈ భూములకు పైభాగంలో ఉన్న పొలాలన్నీ రొయ్యల చెరువులుగా మారిపోయాయి. చెరువుల్లోని ఉప్పునీటిని పంటకాలువల్లోకి వదిలేయడంతో పచ్చని పంట పొలాలన్నీ తీవ్రంగా దెబ్బతింటున్నాయి.

నిబంధనలకు విరుద్ధంగా ఉప్పునీటి బోరులు

నిబంధనల ప్రకారం ఉప్పునీటి రొయ్యలసాగు నిషిద్ధం. నిబంధనలకు విరుద్ధంగా ఉప్పునీటి బోర్ల తవ్వకాలు జరిపి రొయ్యలసాగు చేస్తున్న పరిస్థితి నెలకొంది. అయినప్పటికీ అధికారులు అటువైపు కన్నెత్తి చూడటం లేదు. విద్యుత్ కనెక్షన్లు కూడా ఏర్పాటు చేసి ఉప్పునీరు తోడేస్తున్నారు. జిల్లాలో రెండు లక్షల ఎకరాల్లో చేపల చెరువులు ఉండగా మూడొంతుల చెరువుల్లో నిబంధనలకు విరుద్ధంగా ఉప్పునీటి రొయ్యలసాగు సాగుతోంది. చెరువుల్లో నింపుతున్న ఉప్పునీటిని రొయ్యల పట్టుబడి పట్టినప్పుడు పంట కాలువల్లోకి వదిలేస్తున్నారు. ఈ నీరు కొల్లేరును ఆనుకుని ఉన్న వరి పొలాల్లోకి చేరుతోంది. కొన్నేళ్లుగా ఇదే పరిస్థితి నెలకొంది. రైతులు అనేకసార్లు ధర్నాలు, ఆందోళనలు చేసినా అధికారులు పట్టించుకున్న దాఖలాల్లేవు. దీంతో పంట భూములన్నీ చౌడుబారిపోయాయి. నారుమడులు వేస్తే బతకడం లేదు. నాట్లు నాటితే మొక్కలు చనిపోతున్న పరిస్థితి నెలకొంది. దీంతో రైతులకు ఏం చేయాలో తెలీని పరిస్థితి ఏర్పడింది. ఈ భూములన్నీ చిన్న, సన్నకారు రైతులవే. నిడమర్రు మండలం అడవికొలను గ్రామానికి చెందిన కలందకోడు పాయలోని భూములు పూర్తిగా పండని పరిస్థితికి చేరాయి. దీంతో ప్రస్తుత రబీలో చాలామంది రైతులు తమ భూములను సాగు చేయకుండా వదిలేస్తున్నారు. సాగు చేసినా పంట పండని పరిస్థితి ఉంది. దీంతో పెట్టుబడుల రూపంలో రైతులు తీవ్ర నష్టాలను చవిచూస్తున్నారు. ప్రతియేటా నష్టాలను భరించలేక భూములను సాగు చేయకుండా వదిలేస్తున్నారు. అభయారణ్యం పేరుతో ఒకపక్క చేపల చెరువుల తవ్వకాలకు అనుమతివ్వకుండా, మరోపక్క ఉప్పునీటిని పంటకాలువల్లోకి రాకుండా నిరోధించకపోవడంతో పంట భూములన్నీ బీడు భూములుగా మారిపోతున్నాయి. ఈ విధంగా నష్టపోయిన రైతులకు ప్రభుత్వం నష్టపరిహారం అందించి ఆదుకోవాలని రైతులు కోరుతున్నారు. పంటలు పండకపోవడంతో ఆ భూములు ఎవరూ కొనే పరిస్థితి లేకుండాపోయింది. దీంతో రైతుల పరిస్థితి అత్యంత దారుణంగా మారింది. దీనిపై ఉన్నతాధికారులు తగు చర్యలు తీసుకోవాలని రైతులు కోరుతున్నారు.



లబ్ధిదారులకు నమూనా చెక్కును అందిస్తున్న జిల్లా జాయింట్ కలెక్టర్ మురళి

'జగనన్న తోడు' లబ్దిదారుల ఖాతాల్లో జమ

జిల్లా జాయింట్ కలెక్టర్ మురళి

ప్రజాశక్తి - భీమవరం

జగనన్న తోడు ఆరో విడత కార్యక్రమలో భాగంగా జిల్లాలో 14,180 మంది చిరు వ్యాపారులకు రూ.10 వేల చొప్పున రూ.14.18 కోట్లు వారి ఖాతాల్లో జమ చేసినట్లు జిల్లా జాయింట్ కలెక్టర్ జెవి.మురళి అన్నారు. గతంలో రుణాలు తీసుకుని బ్యాంకులకు సక్రమంగా చెల్లించిన వారికి వడ్డీ రీయంబర్స్‌మెంట్ కింద 33,197 మందికి రూ.86 లక్షల 45 వేల 820 చిరు వ్యాపారుల బ్యాంకు ఖాతాల్లో జమ చేసినట్లు తెలిపారు. భీమవరం కలెక్టరేట్లో జగనన్న తోడు కార్యక్రమంలో భాగంగా బుధవారం లబ్ధిదారులకు నమూనా చెక్కును ఆయన అందజేసి మాట్లాడారు. జిల్లాలో ఆచంట నియోజకవర్గంలో 1607 మంది చిరు వ్యాపారులకు రూ.కోటి 60 లక్షల ఏడు వేలు, భీమవరం నియోజకవర్గంలో 2504 మందికి రూ.రెండు కోట్ల 50 లక్షల 40 వేలు, పాలకొల్లు నియోజకవర్గానికి సంబంధించి 1878 మందికి రూ.కోటి 87 లక్షల 80 వేలు, నరసాపురానికి సంబంధించి 1719 మందికి రూ.కోటీ 71 లక్షల 90 వేలు, తణుకుకు 2,266 మందికి రూ.రెండు కోట్ల 26 లక్షల 60 వేలు, తాడేపల్లిగూడేనికి సంబంధించి 2,229 మంది లబ్ధిదారులకు రూ.రెండు కోట్ల 22 లక్షల 90 వేలు, ఉండికి సంబంధించి 1977 మంది లబ్ధిదారులకు రూ.కోటి 97 లక్షల 70 చొప్పున చిరువ్యాపారుల ఖాతాల్లో జమ చేసినట్లు తెలిపారు. గతంలో రుణాలు పొంది బ్యాంకులకు సక్రమంగా చెల్లించిన లబ్ధిదారులకు వడ్డీ రాయితీ కింద ఆచంట నియోజకవర్గంలో 4,469 మందికి రూ.11 లక్షల 18 వేల 339, భీమవరంలో 5,029 మందికి రూ.12 లక్షల 82 వేల 584, నరసాపురంలో 3572 మందికి రూ.9,53,091, పాలకొల్లులో 4,187 మందికి రూ.10 లక్షల 71,830, తాడేపల్లిగూడెంలో 4,383 మందికి రూ.12 లక్షల 1704, తణుకులో 5458 మందికి రూ.13 లక్షల 89 వేల 437, ఉండిలో 6097 మంది లబ్ధిదారులకు రూ.16 లక్షల 28 వేల 833 చొప్పున మొత్తం జిల్లాలో 33,195 మందికి 86 లక్షల 45 వేల 818 రూపాయలు జమ చేసినట్లు వివరించారు. ఈ కార్యక్రమంలో డిఆర్‌డిఎ పీడీ ఎంఎస్ఎస్.వేణుగోపాల్, డిఎల్‌డిఒ కెసిహెచ్.అప్పారావు, చిరు వ్యాపారులు పాల్గొన్నారు.

జిఒ నెం.1ని రద్దు చేయాలి

సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు మంతెన సీతారాం



మాట్లాడుతున్న మంతెన సీతారాం

ప్రజాశక్తి - భీమవరం

హక్కులను హరించేలా ప్రభుత్వం విడుదల చేసిన జిఒ నెం.1ని రద్దు చేయాలని సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు మంతెన సీతారాం డిమాండ్ చేశారు. స్థానిక క్లాత్ మర్చంట్స్ హాలులో జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు చింతకాయల బాబూరావు అధ్యక్షతన సిపిఎం జిల్లా విస్తృత సమావేశం బుధవారం జరిగింది. ఈ సందర్భంగా సీతారాం మాట్లాడుతూ ప్రభుత్వం బహిరంగ ర్యాలీలను, రోడ్‌షోలను, సభలను నిషేధిస్తూ నిరంకుశంగా జిఒ నెం.1ని తీసుకొచ్చిందని మండిపడ్డారు. దీనిని రాష్ట్ర ప్రజలందరూ ముక్తకంఠంతో వ్యతిరేకించాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం తీసుకొచ్చిన జిఒ ప్రజల గొంతును, హక్కును హరించేదిగా ఉందని అన్నారు. ప్రజలు, ప్రజాసంఘాలు, రాజకీయ పార్టీలు, సంస్థలకు స్వేచ్ఛాయుతంగా కార్యక్రమాలు నిర్వహించుకునే హక్కు, నిరసనలు తెలిపే హక్కును రాజ్యాంగం కల్పించిందన్నారు. రాజ్యాంగం కల్పించిన ఆ హక్కును వైసిపి ప్రభుత్వం కాలరాస్తోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇది నిరంకుశమైన చర్యగా అభివర్ణించారు. ఈ జిఒ గతంలో ఉండి ఉంటే నాడు ప్రతిపక్ష నేతగా జగన్ పాదయాత్రలు, రోడ్‌షోలు, ఎన్నికల ప్రచారం నిర్వహించి ఉండేవారా అని ప్రశ్నించారు. అధికారంలో ఉన్న మీకు ఒక న్యాయం, ప్రజలకు, ప్రతిపక్షాలకు మరొక న్యాయమా అని ఆయన ప్రశ్నించారు. ఇలాంటి నిరంకుశమైన జిఒలను తీసుకు రావడమంటే రాష్ట్రాన్ని పాలించే ముఖ్యమంత్రి భయపడిపోతున్నట్లుగా ఉందని విమర్శించారు. ఒకవైపు కేంద్రం, మరోవైపు రాష్ట్ర ప్రభుత్వం ప్రజలపై విపరీతమైన భారాలను వేస్తున్నాయన్నారు. ఈ జిఒను వెనక్కి తీసుకోని పక్షంలో పెద్దఎత్తున ఆందోళన చేపడతామని హెచ్చరించారు. దీనపికి ప్రజలు, ప్రజాస్వామికవాదులు మద్దతు తెలపాలని కోరారు. సిపిఎం జిల్లా కార్యదర్శి బి.బలరాం మాట్లాడుతూ జిల్లాలో ఇళ్ల స్థలాల సమస్య నేటికీ అలానే ఉందన్నారు. కొన్నిచోట్ల కేటాయించిన స్థలాల్లో ఇళ్ల నిర్మాణం ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అనే చందంగా మారిందన్నారు. ప్రభుత్వం ఆర్థిక సహాయం తగినంత ఇవ్వకపోవడం వల్ల పేదల ఇళ్ల నిర్మాణం సగంలోనే నిలిచిపోయిన దాఖలాలున్నాయన్నారు. ప్రభుత్వం వెంటనే ఇల్లు, ఇళ్ల స్థలాల విషయంలో ఉన్న సమస్యలను పరిష్కరించి ప్రజలకు ఉపశమనం కల్పించాలన్నారు. టిడ్కో ఇళ్లను లబ్ధిదారులు అందరికీ అందేలా చూడాలని డిమాండ్ చేశారు. ఒకవైపు లబ్ధిదారులు ఇల్లు రాక, మరోవైపు అద్దెకు ఉంటున్న ఇళ్లకు అద్దె కడుతూ, తెచ్చిన అప్పులకు వడ్డీ కడుతూ తీవ్రమైన ఆర్థిక భారం మోస్తున్నారన్నారు. కొంతమంది లబ్ధిదారులకు ఇళ్లు కేటాయించినా అక్కడ మౌలిక సదుపాయాల కొరత తీవ్రంగా ఉందన్నారు. ఈ సమావేశంలో సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు జెఎన్‌వి.గోపాలన్, బి.వాసుదేవరావు, డి.కళ్యాణి, కేతా గోపాలన్, కర్రి నాగేశ్వరరావు, పివి.ప్రతాప్, జిల్లా కమిటీ సభ్యులు కె.రాజారామ్మోహన్‌రాయ్, ఎం.వైకుంఠరావు, జె.సత్యనారాయణ, జుత్తిగ నరసింహమూర్తి, డి.శ్రీనివాస్, జె.శ్రీనివాస్, కె.బాలరాజు, బి.జార్జి, ఎ.అజయకుమారి, ఎస్.వెంకటేశ్వరరావు, డి.పెద్దిరాజు, వివిధ మండలాల పార్టీ సభ్యులు పాల్గొన్నారు.

సంక్రాంతి ఆనందంగా జరుపుకోవాలి

ఇన్‌ఛార్జి డిఆర్‌ఒ దాసి రాజు


భీమవరం కలెక్టరేట్లో సంక్రాంతి సంబరాలు

ప్రజాశక్తి - భీమవరం

జిల్లా ప్రజలు సంక్రాంతి పండుగను ఆనందోత్సాహాల మధ్య జరుపుకోవాలని, ముఖ్యంగా కోడిపందేలు, జూద క్రీడలకు దూరంగా ఉండాలని ఇన్‌ఛార్జి జిల్లా రెవెన్యూ అధికారి దాసి రాజు కోరారు. స్థానిక కలెక్టరేట్‌లో జిల్లా ట్రెజరీ కార్యాలయంలో సంస్కృతీ సంప్రదాయలు ఉట్టిపడేలా సంక్రాంతి సంబరాలను జిల్లా ట్రెజరీ అధికారి అడారి గణేష్ ఆధ్వర్యంలో బుధవారం నిర్వహించారు. ముఖ్య అతిథిగా జిల్లా రెవెన్యూ అధికారి దాసి రాజు పాల్గొని మాట్లాడారు. తెలుగు వారికి సంక్రాంతి, తమిళులకు పొంగల్ పేరు ఏదైనా పండగ ఒకటేనన్నారు. మంచి పనికి కాలంతో పని లేదనే సిద్ధాంతాన్ని పక్కనబెడితే, కొన్ని కాలాల్లో మంచి పనులకు సానుకూలమైన పరిస్థితి ఉంటుందని తెలిపారు. దేశమంతటా ఈ పర్వదినానికి ప్రాముఖ్యత ఉన్నా ఆచరించే పద్ధతుల్లో మాత్రం భిన్నత్వం కన్పిస్తుందన్నారు. వ్యవసాయ ప్రధానమైన దేశంలో పంటలు చేతికి వచ్చే కాలం అని, సంపదను, ఆనందాన్ని కుటుంబంతో, సమాజంతో పంచుకుని సంతోషించే వేడుకలు ఎంతో సందడి చేస్తాయన్నారు. ఆధ్యాత్మికతతోపాటు మానవ సత్సంబంధాలు పండుగల సంప్రదాయాల్లో కలిసి ఉంటాయన్నారు. పాడి పంటలు సమృద్ధిగా ఇళ్లకు వచ్చే కాలం కావడంతో భోగి అంటే భోగభాగ్యాలను అనుభవించే రోజుగా ఉంటుందన్నారు. కార్యాలయంలో ఏర్పాటు చేసిన బొమ్మల కొలువు, రంగవల్లి ప్రధాన ఆకర్షణీయంగా నిలిచాయి. అధికారులంతా సాంప్రదాయ వస్త్రధారణలో కనువిందు చేశారు. అనంతరం సిబ్బందికి ఆటల పోటీలను నిర్వహించి విజేతలకు బహుమతులు అందజేశారు. అరిసెలు, బూరెలు, గారెలు, బొబ్బట్లు, కాజాలు, సున్నుండలు, లడ్డూలు, పూతరేకులు, కజ్జికాయలు, జంతికలు, అప్పడాలు, పిండి వంటలను సిబ్బంది స్వయంగా తయారుచేసి ఆహుతులకు విందును ఏర్పాటు చేశారు. ఈ వేడుకల్లో జిల్లా ట్రెజరీ అధికారి అడారి గణేష్, సహాయ ట్రెజరీ అధికారి అబ్దుల్ హకీం, ఎస్‌టిఒలు జె.రామారావు, ఇ.హిమబిందు, ఎ.రవివర్మ, పి.హరిబాబు, ఎ.శివాజీ, సీనియర్ అకౌంటెంట్లు జె.మౌనిక, పి.విశాలి, పి.వినీల, జి.చంద్రశేఖరరావు, పి.శ్రీనివాసరావు, ఎ.శ్రీనివాసరావు, ఎం.జగదీశ్వరరావు, పి.కొండలరావు పాల్గొన్నారు.



బొమ్మలకొలువును పరిశీలిస్తున్న ఇన్‌ఛార్జి డిఆర్‌ఒ దాసి రాజు



కేక్ కట్ చేస్తున్న సత్యనారాయణ దంపతులు

వినతులు నూరుశాతం పరిష్కరించాలి

చీఫ్ విప్ ముదునూరి ప్రసాద్‌రాజు

ప్రజాశక్తి - మొగల్తూరు

ప్రజల నుండి వచ్చిన వినతులు నూరుశాతం పరిష్కారానికి కృషి చేయాలని చీఫ్ విప్ ముదునూరి ప్రసాద్‌రాజు అధికారులకు సూచించారు. బుధవారం సాయంత్రం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో అధికారులు, సచివాలయాల సిబ్బందితో నిర్వహించిన సమీక్షా సమావేశంలో ఆయన మాట్లాడారు. 1750 దరఖాస్తుల్లో 1350 సమస్యలు పరిష్కారమయ్యాయని తెలిపారు. ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ అభివృద్ధి పథకాలు అర్హులకు అందేలా చూడాలన్నారు. ఈ సమావేశంలో తహశీల్దార్ జి.అనితకుమారి, ఎంపిడిఒ ఆర్‌సి.ఆనంద్‌కుమార్, జెడ్‌పిటిసి తిరుమాని బాపూజీ, సొసైటీ ఛైర్‌పర్సన్ దొంగ నాగమణి, నాయకులు అందే భుజంగరావు, పడవ సత్యనారాయణ, రేవు రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా సర్పంచి భర్త జన్మదిన వేడుకలు

మొగల్తూరు సర్పంచి భర్త పడవల సత్యనారాయణ జన్మదిన వేడుకలను చీఫ్‌విప్ ముదునూరి ప్రసాదరాజు ఆధ్వర్యంలో బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కేకును మేరీ, సత్యనారాయణ, ప్రసాదరాజు కలిసి కోశారు. అనంతరం పంచాయతీ కార్యాలయంలో పాలకవర్గ సభ్యులు ఏర్పాటు చేసిన కేక్‌ను కోసి ప్రజలకు పంపిణీ చేశారు. ఆయా కార్యక్రమాల్లో ఉప సర్పంచి బోణం నరసింహారావు, జడ్‌పిటిసి తిరుమాని బాపూజీ, వైస్ ఎంపిపి కైలా సుబ్బారావు, నాయకులు అందే భుజంగరావు, రేవు రాంబాబు, కొత్తపల్లి బాబి పాల్గొన్నారు.

టిడిపికి మద్దతు పలకండి: ఎంఎల్‌ఎ రామరాజు

ప్రజాశక్తి - కాళ్ల

రాబోయే ఎన్నికల్లో ప్రతిఒక్కరూ తెలుగుదేశం పార్టీకి మద్దతు పలకాలని ఉండి ఎంఎల్‌ఎ మంతెన రామరాజు అన్నారు. కాళ్లలో 'ఇదేం ఖర్మ' కార్యక్రమాన్ని బుధవారం నిర్వహించారు. ఇంటింటికీ తిరుగుతూ ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎంఎల్‌ఎ మంతెన రామరాజు మాట్లాడుతూ జగన్‌రెడ్డి పరిపాలనలో ప్రజలు ఎలాంటి కష్టాలు పడుతున్నారో గ్రామల్లో తిరుగుతుంటే తెలుస్తుందన్నారు. కార్యక్రమంలో మండల అధ్యక్షులు జివి.నాగేశ్వరరావు, బండారు వేణు, గణపతి, జోగయ్య, గుర్రం సత్యనారాయణ, టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఎంఎల్‌ఎ రామరాజు

విద్యార్థులు జూదాలకు దూరంగా ఉండాలి

ఎస్‌ఎఫ్‌ఐ జిల్లా కార్యదర్శి డి.పెద్దిరాజు

ప్రజాశక్తి - భీమవరం

ఎస్‌ఎఫ్‌ఐ పట్టణ కమిటీ ఆధ్వర్యంలో స్థానిక ఎస్‌సిహెచ్‌బిఆర్‌ఎం, ఎఆర్‌కెఆర్, ఝాన్సీ లక్ష్మీబాయి ఉన్నత పాఠశాలల్లో సంక్రాంతి సంబరాలు బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆ సంఘం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు పి.వాసు, డి.పెద్దిరాజు మాట్లాడుతూ ఎస్‌ఎఫ్‌ఐ విద్యారంగంలోని సమస్యలపై పోరాటం చేయడమే కాక విద్యార్థుల్లో ఉత్తేజం నింపేందుకు, వారిలోని ప్రతిభను ప్రోత్సహించేందుకు కార్యక్రమాలు నిర్వహిస్తుందని అన్నారు. ఈ సంక్రాంతి పండుగ సందర్భంగా విద్యార్థులు జూద క్రీడల్లో పాల్గొనరాదనే ఉద్దేశంతో ఎస్‌ఎఫ్‌ఐ పాఠశాల స్థాయి నుండి విద్యార్థులకు అవగాహన తీసుకొచ్చేలా సాంప్రదాయ క్రీడలను నిర్వహిస్తుందన్నారు. ఈ సందర్భంగా ముగ్గుల పోటీలు, మ్యూజికల్ ఛైర్స్, క్విజ్, షటిల్ పోటీలను నిర్వహించారు. గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ కార్యదర్శి పి.ప్రసాద్, సహాయ కార్యదర్శి దేవేంద్ర, నేతలు మోహిని, గణేష్, జోసఫ్, ఉత్తమీ, వాసవి, నాగరాజు, శాంతి, దుర్గాప్రసాద్ పాల్గొన్నారు.



పోటీల్లో పాల్గొన్న విద్యార్థినులు

ఉత్సాహభరితంగా క్రికెట్ పోటీలు

ప్రజాశక్తి - ఆకివీడు

డివైఎఫ్‌ఐ ఆధ్వర్యంలో మూడు రోజులుగా సాగుతున్న మూడు మండలాలస్థాయి క్రికెట్ పోటీలు రసవత్తరంగా సాగుతున్నాయి. ప్రేక్షకుల కేరింతల నడుమ క్రీడాకారుల హుషారుగా ఆడుతున్నారు. ఈ పోటీల్లో ఆకివీడు, కాళ్ల, ఉండి మండలాల నుండి మొత్తం 20 టీములు పాల్గొన్నాయి. గత మూడు రోజుల్లో ఈ పోటీల్లో 10 టీములు గెలుపొందాయి. మొదటి దఫా పోటీల్లో గెలుపొందిన ఈ 10 టీములకు రెండోదఫా పోటీలు గురువారం నేటి నుండి ప్రారంభం కానున్నాయి. ఈ రెండో ఇన్నింగ్స్‌లో గెలుపొందిన ఐదు టీములను లాటరీ డ్రా ద్వారా ఎంపిక చేసి నాలుగు టీములు రెండు గేమ్‌లు ఆడిస్తామని బి.రాంబాబు తెలిపారు. మిగిలిన టీం ఫైనల్‌కు సరాసరి చేరుతుందని చెప్పారు.

నేటి నుండి కబడ్డీ పోటీలు

మండలంలో సంక్రాంతి క్రీడా పోటీలు ఊపందుకున్నాయి. వైసిపి నాయకులు కనుమూరి ఆనందవర్మ దుంపగడపలో ఈ నెల 12, 13వ తేదీల్లో కబడ్డీ పోటీలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. దీనిలో మహిళా కబడ్డీ పోటీలు ప్రత్యేకంగా నిర్వహిస్తున్నామన్నారు. మొత్తం ఇప్పటి వరకూ 18 టీములు పాల్గొంటున్నట్లు నమోదు చేసుకున్నాయన్నారు. ఆరు టీములు మహిళలవి, 12 టీములు పురుషులవి అని వివరించారు.



క్రికెట్ పోటీల్లో తలపడుతున్న జట్లు

చెడు వ్యసనాలకు దూరంగా ఉండేలా క్రీడా పోటీలు

ప్రజాశక్తి - ఆచంట

సంక్రాంతి ముసుగులో యువత చెడు వ్యసనాలకు దూరంగా ఉండేందుకు క్రీడా పోటీలు ఎంతగానో దోహద పడతాయని అఖిలపక్ష నాయకులు సిర్రా బాలాజీ అన్నారు. బుధవారం పెనుమంచిలిలో ఫ్రెండ్స్ యూత్ ఆధ్వర్యంలో ఈ నెల 11 నుంచి 13 వరకు జరగనున్న వాలీబాల్, కబడ్డీ టోర్నమెంట్‌ను యూత్ సభ్యులు సిహెచ్.అంజిబాబు, బి.షణ్ముఖ, డి.పెద్దబాబు, ఎస్.సూర్యం ఆధ్వర్యంలో ఈ పోటీలను ఏర్పాటు చేశారు. బుధవారం ఈ టోర్నమెంటును అఖిలపక్ష నాయకులు ప్రారంభించారు. అనంతరం ఇరువురు మాట్లాడుతూ క్రీడలు మానసికోల్లాసానికి ఎంతగానో ఉపయోగపడతాయన్నారు. సంక్రాంతి ముసుగులో యువత చెడు వ్యసనాలకు లోను కాకుండా ఈ క్రీడల్లో పాల్గొని సంక్రాంతి పండుగను ఆనందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సర్పంచి గణేశుల శేషవాణి సుబ్బారావు, ఎంపిటిసి ఆకుమర్తి వెంకటలక్ష్మి మోహన్‌రావు పాల్గొన్నారు.

సమస్యలు పరిష్కరించాలని అంగన్వాడీల ధర్నా

ప్రజాశక్తి - పెంటపాడు

తమ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ (సిఐటియు) ఆధ్వర్యాన అంగన్వాడీలు స్థానిక తహశీల్దార్ కార్యాలయం వద్ద బుధవారం ధర్నా నిర్వహించారు.కనీస వేతనం రూ.26 వేలు ఇవ్వాలని నినదించారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు సిరపరపు రంగారావు, అంగన్వాడీ ప్రాజెక్టు నాయకురాలు జె.శ్యామల కుమారి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం కొత్తగా తీసుకొచ్చిన ఫేస్ యాప్‌ను రద్దు చేయాలని కోరారు. సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం గ్రాట్యూటీ అమలు చేయాలని, రిటైర్‌మెంట్ బెనిఫిట్స్ కల్పించాలని డిమాండ్ చేశారు. అనంతరం తహశీల్దార్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీలు ఆర్.అరుణ, జయలక్ష్మి, జె.మంగతాయారు, గంగాభవాని, కనక లక్ష్మి, పెనగంటి దుర్గ తదితరులు పాల్గొన్నారు.



ధర్నాలో నినదిస్తున్న అంగన్‌వాడీలు

అంగన్వాడీ పోస్టుల భర్తీకి ఇంటర్వ్యూలు

ప్రజాశక్తి - భీమవరం

స్త్రీ, శిశుసంక్షేమ శాఖలో పోస్టుల భర్తీకి సంబంధించి స్థానిక కలెక్టరేట్‌లో ఇన్‌ఛార్జి డిఆర్‌ఒ దాసి రాజు ఆధ్వర్యంలో మౌఖిక ఇంటర్వ్యూలు నిర్వహించారు. జిల్లాలోని వివిధ ప్రాజెక్టుల పరిధిలో అంగన్వాడీల్లో ఖాళీగా ఉన్న ఎనిమిది అంగన్వాడీ వర్కర్స్ పోస్టులకు 28 మంది, 37 హెల్పర్ పోస్టులకు 109 మంది, రెండు మినీ అంగన్వాడీ వర్కర్స్ పోస్టులకు ఒక్కరు చొప్పున ఇటీవల దరఖాస్తు చేసుకున్నారు. విస్సాకోడేరు ప్రాజెక్టు పరిధిలో 6, నల్లజర్ల (టిపిగూడెం) ప్రాజెక్టు పరిధిలో రెండు, అంగన్వాడీ హెల్పర్స్‌కు ఆకివీడు-10, విస్సాకోడేరు-18, గణపవరం-4, నల్లజర్ల (టి పి గూడెం)-5, మినీ అంగన్వాడి వర్కర్లు ఆకివీడు-1, విస్సాకోడేరు-1 ప్రాజెక్టుల పరిధిలో పోస్టుల భర్తీకి ఇంటర్వ్యూలను నిర్వహించారు. మినీ అంగన్వాడీ పోస్టులకు విస్సాకోడేరులోని పోస్ట్‌కు ఒక్కరు కూడా దరఖాస్తు చేయలేదని అధికారులు తెలిపారు. ఇంటర్వ్యూలు నిర్వహించిన వారిలో విస్సాకోడేరు ఐసిడిఎస్ ప్రాజెక్ట్ సిడిపిఒ వాణి విజయ రత్నం పాల్గొన్నారు.



అభ్యర్థులకు ఇంటర్వ్యూలు నిర్వహిస్తున్న దాసి రాజు

సిఐటియు జాతీయ మహాసభను జయప్రదం చేయండి

ప్రజాశక్తి - వీరవాసరం

బెంగుళూరులో జరగనున్న సిఐటియు జాతీయ మహాసభను జయప్రదం చేయాలని కోరుతూ వీరవాసరం మండల శాఖ ఆధ్వర్యంలో బుధవారం జెండాను మండల అధ్యక్షులు డి.వరలక్ష్మి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా నాయకులు ఎం.ఆంజనేయులు మాట్లాడుతూ దేశంలో ఉద్యోగ, కార్మిక సమస్యలపై నిరంతరం పోరాడుతున్న సంఘం సిఐటియు అన్నారు. రోజురోజుకూ పెరుగుతున్న నిత్యావసర ధరలు, నిరుద్యోగం వల్ల ఉద్యోగ కార్మిక వేతనాలు కోతకు గురవుతున్నాయన్నారు. ప్రస్తుత పరిస్థితుల్లో కనీస వేతనం నెలకు రూ.26 వేలు ఉండాలని మేధావులు చెబుతుంటే కేంద్ర ప్రభుత్వం రోజుకు రూ.170 ఉంటే సరిపోతుందని అంటోందని విమర్శించారు. ఈ కార్యక్రమంలో సిఐటియు మండల కార్యదర్శి పి.నాగరత్నం, మధ్యాహ్న భోజనం యూనియన్ నాయకులు మద్దాల శ్రీను, రైస్ మిల్లర్స్ వర్కర్స్ యూనియన్ నాయకులు కొత్తల సత్తిబాబు, స్వయం సహాయక సంఘాల యానిమేటర్ల సంఘం నాయకురాలు సోని, ఆశా వర్కర్స్ యూనియన్ నాయకురాలు తులసి పాల్గొన్నారు.

సేవ చేయడంలోనే తృప్తి : ఎంఎల్ఎ

ప్రజాశక్తి - భీమవరం రూరల్

పేదలకు సేవ చేయడంలోనే తృప్తి ఉందని ఎంఎల్ఎ గ్రంధి శ్రీనివాస్ అన్నారు. పట్టణంలోని 12వ వార్డు బ్రిడ్జిపేట శివారు వద్ద నిర్మించిన రాట్నాల సుబ్బలక్ష్మి ఛారిటబుల్ ట్రస్ట్ కార్యాలయాన్ని ఎంఎల్ఎ గ్రంధి శ్రీనివాస్ బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సత్తిబాబు పేదలకు సేవ చేసేందుకు ఒక ట్రస్ట్ ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ గౌడ కార్పొరేషన్ డైరెక్టర్ కామన నాగేశ్వరరావు, తోట భోగయ్య, చిన్నమిల్లి వెంకటరాయుడు, కొట్టి కుటుంబరావు పాల్గొన్నారు.

గడపగడపకూ మన ప్రభుత్వంలో వినతులపై సమీక్ష

ప్రజాశక్తి - ఆచంట

గడపగడపకూ మన ప్రభుత్వంలో వచ్చిన ఫిర్యాదుల పరిష్కారం దిశగా చర్యలు చేపట్టాలని సర్పంచుల ఛాంబర్ మండల అధ్యక్షులు సుంకర సీతారామ్ తెలిపారు. బుధవారం కోడమంచిలి రైతు కమ్యూనిటీ హాల్లో ఫిర్యాదుదారులతో ఆయన సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గడపగడపకూ మన ప్రభుత్వం కార్యక్రమం ద్వారా వచ్చిన నిధులతో గ్రామంలో అభివృద్ధి పనులు చేపట్టనున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సచివాలయ కార్యదర్శి షేక్ హినాభాను, సోషల్ వెల్ఫేర్ అసిస్టెంట్లు రాజకుమార్, డానియేలు పాల్గొన్నారు.

ఘనంగా వివేకానంద జయంత్యుత్సవాలు

వీరవాసరం: స్వామి వివేకానంద జయంత్యుత్సవాలను స్థానిక ఎంఆర్కె జిల్లా పరిషత్ హైస్కూల్లో బుధవారం నిర్వహించారు. సబ్బారావు వెంకట్రావు కమల ఛారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఉత్సవాల్లో భాగంగా సమాజాభివృద్ధిలో యువత పాత్ర అంశంపై వ్యాసరచన పోటీలు నిర్వహించి ట్రస్టు తరుపున బహుమతులు అందజేశారు. సబ్ జూనియర్ విభాగంలో యడ్లంగి శ్రీవల్లి, సాకా ప్రసన్న, జూనియర్ విభాగంలో గుండుబోయిన దేవి నాగచంద్రిక, నీలిపుడి చంద్రిక, సీనియర్ విభాగంలో చెలపాటి మాధురి, చిగురుపాటి పేర్సీవస్ విజేతలుగా నిలిచారు. వారికి స్టేట్ బ్యాంక్ వీరవాసరం శాఖా డిప్యూటీ మేనేజర్ ఎం.రంగారావు ముఖ్యఅతిథిగా పాల్గొని బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయిని బి.ప్రభావమంజరి, సబ్బారావు వెంకట్రావు, ఎ.గౌరిశంకర్, పణికుమార్, వై.వెంకటేశ్వరరావు, మల్లేశ్వరరావు పాల్గొన్నారు.

కోడిపందేలు నిర్వహిస్తే చర్యలు : ఎస్ఐ

ప్రజాశక్తి - పాలకొల్లు రూరల్

కోడిపందేలు నిర్వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని రూరల్ ఎస్ఐ కె.శ్రీనివాస్ తెలిపారు. బుధవారం ఆయన విలేకరులతో మాట్లాడారు. మండలంలోని పులపల్లి, వడ్లవానిపాలెం, లంకలకోడేరు తదితర ప్రాంతాలలో కోడి పందేలు, జూద క్రీడలు జరగకుండా కఠిన చర్యలు తీసుకుంటున్నామన్నారు. కోడి పందేలు నిర్వహించేందుకు ఏవిధమైన అనుమతులు లేవంటూ ముందస్తు హెచ్చరికలు జారీ చేశామని తెలిపారు. ఆయా ప్రాంతాల్లో హెచ్చరిక బోర్డులను ఏర్పాటు చేశామని తెలిపారు.

పోడూరు : సంక్రాంతి సందర్భంగా సాంప్రదాయ క్రీడలు మాత్రమే నిర్వహించాలని ఎస్ఐ వై.నాగలక్ష్మి తెలిపారు. గుమ్ములూరు గ్రామ పంచాయతీ కార్యాలయంలో సర్పంచి సోనియా రమేష్ అధ్యక్షతన బుధవారం సమావేశం జరిగింది. ఈ సమావేశంలో ఎస్ఐ నాగలక్ష్మి మాట్లాడుతూ నిబంధనలు అతిక్రమిస్తే చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎంపిటిసిలు అంబటి సుధాకర్, పోతాబత్తుల శ్రీలక్ష్మి యశోద, పంచాయతీ కార్యదర్శి పి.రవి, నాయకులు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

పాలకోడేరు : గ్రామస్థాయిలో అధికారులు సమన్వయంతో కోడి పందేలు, జూద క్రీడలు నిర్వహణను నివారించాలని భీమవరం రూరల్ సిఐ సిహెచ్ నాగప్రసాద్, తహశీల్దార్ షేక్ హసీన్, మండల పరిషత్ అభివృద్ధి అధికారి గంగాధర్ కోరారు. మండల పరిషత్ కార్యాలయంలో కోడిపందేలు, జూద క్రీడల నిర్వహణపై ఆయా శాఖల అధికారులతో మండల స్థాయి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. అనంతరం పాలకోడేరులో ర్యాలీ నిర్వహించారు.

మొగల్తూరు : కోడిపందేలు నిర్వహిస్తే చట్టపరంగా చర్యలు తీసుకుంటామని సిఐ వి.సురేష్ బాబు హెచ్చరించారు. మండలంలోని గ్రామాల్లో తహశీల్దార్ జి.అనిత కుమారితో కలిసి పర్యటించారు. ఈ సందర్భంగా విలేకరులతో మాట్లాడారు. సంక్రాంతి పండుగను కుటుంబ సమేతంగా ఆనందంగా జరుపుకోవాలన్నారు.

కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలి

ప్రజాశక్తి - పెంటపాడు

కోడిపేందేలు, జూద క్రీడలు జరగకుండా పోలీస్, రెవెన్యూ యంత్రాంగం కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు సిరపరపు రంగారావు, సిపిఎం మండల కార్యదర్శి చిర్ల పుల్లారెడ్డి, నేత బంకురు నాగేశ్వరరావు తెలిపారు. స్థానిక ప్రజా సంఘాల కార్యాలయం వద్ద బుధవారం జరిగిన సమావేశంలో వారు మాట్లాడారు. పోలీసు, రెవెన్యూ అధికారులు కోడిపందేలు నిర్వహించొద్దంటూ ప్రచారం చేస్తున్నారని తెలిపారు. పేపర్ ప్రకటనలు, హెచ్చరిక బోర్డులు పెడుతున్నారని దీన్ని సిపిఎం స్వాగతిస్తోందని తెలిపారు. అయితే అధికారులు చర్యలు తీసుకుంటున్నా భోగి రోజున రాజకీయ ప్రాభల్యం కారణంగా యథావిధిగా కోడిపందేలు, జూద క్రీడలకు అవకాశం ఇస్తున్నారని దీన్ని సిపిఎం ఖండిస్తోందన్నారు. ఇకనైనా పోలీస్ యంత్రాంగం కట్టుదిట్టంగా కోడిపందేలను నిలుపుదల చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో పెనగంటి దుర్గ పాల్గొన్నారు.

వద్దిపర్రులో గడపగడపకూ మన ప్రభుత్వం

పోడూరు: వద్దిపర్రులో బుధవారం గడపగడపకూ మన ప్రభుత్వం కార్యక్రమం జెడ్పి ఛైర్మన్ కవురు శ్రీనివాస్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వ పథకాల అమలు గురించి ఆరా తీశారు. గ్రామస్తులు పలు సమస్యలను జెడ్పి ఛైర్మన్ దృష్టికి తెచ్చారు. అనంతరం ఆయన మాట్లాడారు. కార్యక్రమంలో సర్పంచి వడ్లపాటి రాజేంద్ర, ఎంపిపి శబ్బితి సుమంగళి, జెడ్పిటిసి జి.పెద్దిరాజు పాల్గొన్నారు.

అపూర్వ సమ్మేళనం

కాళ్ల: కోపల్లె ఉన్నత పాఠశాల 1982-83 బ్యాచ్ పదో తరగతి విద్యార్థుల అపూర్వ సమ్మేళనం బుధవారం జరిగింది. వారంతా గత జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు. ఈ సందర్భంగా బొండాడ సర్పంచి మన్నే వరలక్ష్మీ నాగరాజు మాట్లాడుతూ పూర్వ విద్యార్థుల ఆధ్వర్యంలో అప్పటి ఉపాధ్యాయులైన కలిదిండి వెంకట సోమరాజు, పి.సత్యనారాయణరాజు, తాడేపల్లి లక్ష్మి సన్మానించుకోవడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. అనంతరం రెండు బీరువాలను పాఠశాలకు బహూకరించి, పదో తరగతి విద్యార్థులకు విద్యాసామగ్రి పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో భీమవరం ఉప విద్యాశాఖ అధికారి ఆర్వి.రమణ, ఎంఇఒ ఎ.రవీంద్ర, నంబూరి రామకృష్ణ పాల్గొన్నారు.

యువశక్తి బహిరంగ సభకు రూ.లక్ష విరాళం

ఉండి: శ్రీకాకుళం జిల్లా రణస్థలంలో జనసేన ఆధ్వర్యంలో గురువారం జరగనున్న యువశక్తి భారీ బహిరంగ సభకు లక్ష రూపాయల విరాళాన్ని పార్టీ ఇన్ఛార్జి జుత్తుగ నాగరాజు అందజేశారు. ఈ చెక్కును మంగళగిరిలో జనసేన సీనియర్ నాయకులు నాగేంద్రబాబు, నాదెండ్ల మనోహర్కు నాగరాజు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన ఫోన్లో విలేకరులతో మాట్లాడారు. యువత భవిత కోసం జనసేన ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నామని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం యువతకు ఉద్యోగాలు కల్పించకుండా వారి భవిష్యత్తును నాశనం చేస్తోందన్నారు.

తాడేరులో సీసీ కెమెరాల ఏర్పాటు

ప్రజాశక్తి - భీమవరం రూరల్

తాడేరులో ఇటీవల దొంగతనాలు ఎక్కువగా జరుగుతున్న నేపథ్యంలో వాటిని అరికట్టడానికి పోలీసుల సూచన మేరకు వైసిపి నాయకులు నామన మహేష్, మట్టా ఏసు సుమారు రూ.రెండు లక్షలతో గ్రామంలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేశారు. ఈ సీసీ కెమెరాలను బుధవారం స్థానిక క్యాంప్ కార్యాలయంలో ఎంఎల్ఎ గ్రంధి శ్రీనివాస్ వర్చువల్ విధానంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దొంగతనాలను నివారించేందుకు తమ పార్టీ నాయకులు మహేష్, ఏసు వారి సొంత డబ్బులతో ఇటువంటి మంచి కార్యక్రమాలు చేయడం అభినందనీయమన్నారు. రూరల్ ఎస్ఐ అప్పలరాజు మాట్లాడుతూ దొంగతనాలను అరికట్టడంలో భాగంగా గ్రామాలలో సీసీ కెమెరాలను ఏర్పాటు చేస్తున్నామని పేర్కొన్నారు. కార్యక్రమంలో గ్రామ పంచాయతీ కార్యదర్శి ప్రవీణ్కుమార్, గ్రామ మాజీ సర్పంచి కోమటి రాంబాబు, వైసిపి నాయకులు కొట్టి కుటుంబరావు, తిరుమాని ధనుంజయ, కర్రి పాపారాయుడు పాల్గొన్నారు.

నాతో పెట్టుకుంటే అధోగతే

మాజీ ఎంఎల్ఎ రాధాకృష్ణపై మంత్రి కారుమూరి విమర్శ

ప్రజాశక్తి - అత్తిలి

రాధాకృష్ణ నాతో పెట్టుకుంటే అధోగతేనని రాష్ట్ర పౌర సరఫరాల శాఖా మంత్రి కారుమూరి వెంకట నాగేశ్వరరావు హెచ్చరించారు. బుధవారం ఎంపిడిఒ కార్యాలయంలో జరిగిన సర్వసభ్య సమావేశం అనంతరం మంత్రి మాట్లాడారు. జగన్మోహన్ రెడ్డి తీసుకొచ్చిన జిఒ 1 ప్రజల శ్రేయస్సు కోసం జారీ చేసిందన్నారు. రాధాకృష్ణ ఐదు సంవత్సరాల పాలనలో ఒక్క అభివృద్ధి కార్యక్రమమైనా చేసావా అని ప్రశ్నించారు. మూడున్నర సంవత్సరాల కాలంలో రూ.360 కోట్ల అభివృద్ధి పనులు చేపట్టిన ఘనత తనదన్నారు. టిడిపి హయాంలో దాచుకో దోచుకో అన్న సిద్ధాంతంతో చంద్రబాబు నాయుడుతో పాటు రాధాకృష్ణ మతిపోయి రోడ్డుపై ఇదేమి ఖర్మ అంటూ తిరుగుతున్నారని అన్నారు.

వశిష్ట లియో క్లబ్ సేవలు అభినందనీయం

ప్రజాశక్తి - తాడేపల్లిగూడెం

వశిష్ట లియో క్లబ్ సేవలు విద్యార్థులకు, వృద్ధులకు అందాలని పేరిచర్ల ఫౌండేషన్ ఛైర్మన్, లయన్ పేరిచర్ల మురళీ కృష్ణంరాజు అన్నారు. బుధవారం డైమండ్స్ లయన్స్ క్లబ్ సభ్యులు లియో సుస్మిత, రేవతి వర్మ పుట్టినరోజు సందర్భంగా క్లబ్ అధ్యక్ష కార్యదర్శులు మాధురి, సంపత్ ఆధ్వర్యంలో పలు సేవా కార్యక్రమాలు నిర్వహించారు. లార్డ్స్ ఆఫ్ లైఫ్ చిల్డ్రన్స్ హోమ్లో చిన్నారులకు పౌష్టికాహారం, వృద్ధులకు దుప్పట్లు పంచిపెట్టారు. కార్యక్రమంలో ప్రమీల, అమృత, సాయి శృతి, కార్తీక్ పాల్గొన్నారు.

యుటిఎఫ్ మండల కమిటీ ఎన్నిక

మొగల్తూరు: యుటిఎఫ్ మండల కమిటీ ఎన్నిక బుధవారం జరిగింది. మండల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులుగా ఎవి.మురళీధర్, సిహెచ్.శ్రీనివాసరావు ఎన్నికయ్యారు. గౌరవాధ్యక్షులుగా ఎన్.బుజ్జిబాబు, అసోసియేట్ అధ్యక్షులు పోలిశెట్టి కృష్ణకుమారి, ఎస్కె.జానీ, కోశాధికారిగా కె.బ్రహ్మయ్య, కార్యదర్శులుగా వై.ధర్మారావు, ఎ.నరసింహమూర్తి, టి.మాధవ్, డి.చింతయ్య, ఎస్కె.అబ్దుల్ రహీం, ఆర్.సుధాకర్, వై.క్రాంతికుమార్, కె.మణికంఠ, పి.నాగరాజు, పి.యేసు రత్నం, కెవివి సుజాత ఎన్నికయ్యారని రాష్ట్ర కౌన్సిలర్ చింతపల్లి కృష్ణ మోహన్ బుధవారం తెలిపారు. ఈ సభలో జిల్లా ప్రధాన కార్యదర్శి ఎవికె.రామభద్రం, జిల్లా గౌరవాధ్యక్షులు మార్కండేయులు, జిల్లా ఆడిట్ కమిటీ సభ్యులు స్వామి పాల్గొన్నారు.

ముత్యాలపల్లిలో వాలీబాల్ పోటీలు

ప్రజాశక్తి - మొగల్తూరు

యువతను ప్రోత్సహిస్తూ వాలీబాల్ పోటీలు నిర్వహించడం అభినందనీయమని జెడ్పిటిసి సభ్యులు తిరుమాని బాపూజీ అన్నారు. జగనన్న సంక్రాంతి సంబరాల్లో భాగంగా బుధవారం ముత్యాలపల్లిలో జిల్లాస్థాయి వాలీబాల్ పోటీలను ఆయన ప్రారంభించి మాట్లాడారు. కోమటితిప్పపై వేములదీవి, పాతపాడుపై మొగల్తూరు జట్లు విజయం సాధించాయని నిర్వాహకులు తెలిపారు. కార్యక్రమాల్లో బిజెపి జాతీయ నాయకులు పురిగళ్ల రఘురాం, వన్నెకుల కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ బంధన పూర్ణచంద్రరావు పాల్గొన్నారు.

అభివృద్ధికి సహకరించకుంటే ఎలా : ఎంపిపి

ప్రజాశక్తి - అత్తిలి

గ్రామాల్లో అభివద్ధికి సహకరించకపోతే ఎలా అని ఎంపిపి మక్కా సూర్యారావు పంచాయితీరాజ్ ఎఇ చైతన్య బాబును ప్రశ్నించారు. బుధవారం ఎంపిడిఒ కార్యాలయంలో జరిగిన సర్వసభ్య సమావేశం ఎంపిడిఒ వివిఎస్ రామారావు అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా గుమ్మంపాడు ఎంపిటిసిఅడ్డాల శ్రీనివాస్తో పాటు పలువురు ఎంపిటిసిలు తమ గ్రామాల్లో అభివద్ధి కార్యక్రమాలకు సహరించకపోతే ఎలా అని ఎంపిపి మక్కా సూర్యారావుకు విన్నవించుకున్నారు. అదేవిధంగా ఫ్యామిలీ ఫిజీషియన్ విధానం కింది స్థాయికి పూర్తిగా అమల కావడం లేదని, గుమ్మలూరులో వైద్య సిబ్బంది అందుబాటులో ఉండడం లేదని అత్తిలి పిహెచ్సి వైద్యాధికారిణి సురేఖను ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో జెడ్పిటిసి అడ్డాల జానకి, ఎఎంసి ఛైర్మన్ ధరణి ప్రసాద్, వైస్ ఎంపిపి-1 సుందర నాగేశ్వరరావు, వైస్ ఎంపిపి-2 దానం శిరీష పాల్గొన్నారు.

ప్రజా సంక్షేమమే గ్రామ స్వరాజ్యం

ఎంఎల్ఎ శ్రీరంగనాథరాజు

ప్రజాశక్తి - ఆచంట

ప్రజా సంక్షేమమే గ్రామ స్వరాజ్యమని ఎంఎల్ఎ చెరుకువాడ శ్రీరంగనాథరాజు అన్నారు. ఆచంట వేమవరం పంచాయతీ పరిధి పార్వతీ చెరువు, పడమటిపాలెం గ్రామాల్లో గడపగడపకూ మన ప్రభుత్వం కార్యక్రమం 113వ రోజుకు చేరింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దళితవాడల అభివృద్ధికి సంక్షేమ నిధులు కేటాయించి అభివృద్ధి పరిచేందుకు పక్కా ప్రణాళికతో ముందుకెళ్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచి జక్కంశెట్టి చంటి, సర్పంచుల ఛాంబర్ మండల అధ్యక్షులు సుంకర సీతారామ్, ఉప సర్పంచి కొండేటి సురేష్బాబు పాల్గొన్నారు.

జిన్నూరులో ముగ్గుల పోటీలు

ప్రజాశక్తి - పోడూరు

సంక్రాంతి సందర్భంగా ధర్మారావు ఫౌండేషన్ ఆధ్వర్యంలో జిన్నూరులో మండల స్థాయి ముగ్గుల పోటీలను ఎంఎల్ఎ నిమ్మల రామానాయుడు ప్రారంభించారు. అనంతరం ఎమ్మెల్యే రామానాయుడు మాట్లాడుతూ సంక్రాంతి గ్రామాల సంస్కృతిని, ప్రజల ఐక్యతను తెలియజేస్తుందన్నారు. అనంతరం ముగ్గుల పోటీల్లో గెలుపొందిన వారికి, పాల్గొన్న వారికి కూడా ధర్మారావు ఫౌండేషన్ తరపున బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు గొట్టుముక్కల సూర్యనారాయణరాజు, మున్సిపల్ మాజీ వైస్ ఛైర్మన్ కర్నేన రోజారమణి పాల్గొన్నారు.

వీరవాసరం: ఈ నెల 12వ తేదీన కొణితివాడ శ్రీనివాసరాజు తోటలో సంక్రాంతి పండుగను పురస్కరించుకుని ముగ్గుల పోటీలు నిర్వహిస్తున్నట్లు పోటీల నిర్వాహకుడు నాగరాజు శ్రీనివాసరాజు బుధవారం తెలిపారు. ఈ పోటీల్లో గెలుపొందిన వారికి మొదటి బహుమతి రూ.12 వేలు, రెండో బహుమతి రూ.6 వేలు, మూడో బహుమతి రూ.3 వేలు అందజేయనున్నట్లు తెలిపారు. ఈ పోటీలను సిఐ సిహెచ్.నాగ ప్రసాద్, ఎస్ఐ రమేష్ ప్రారంభిస్తారని తెలిపారు.

కొనసాగిన కార్మికుల నిరసన

ప్రజాశక్తి - పెనుమంట్ర

తమ పిఎఫ్ నిధులు రికవరీ చేయాలని డిమాండ్ చేస్తూ మార్టేరు వరి పరిశోధనా కేంద్రంలో పనిచేస్తున్న కాంట్రాక్టు కార్మికులు చేపట్టిన నిరసన బుధవారం కొనసాగింది. ఈ సందర్భంగా సిఐటియు మండల కార్యదర్శి కోడే ప్రసాద్ మాట్లాడుతూ తొమ్మిదేళ్ల పాటు కాంట్రాక్టర్ శ్రీనివాస్ లక్షల రూపాయల పిఎఫ్ నిధులు లక్షలాది రూపాయలు దుర్వినియోగం చేశాడన్నారు. ఆ నిధులు రికవరీ చేసి కార్మికులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. టైం స్కేలు వేతనాలు అమలుచేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు ఎస్.వెంకటేశ్వరరావు, కె.సుబ్బరాజు, కార్మికులు ఎస్.సుధాకర్, ఎం.నూకరత్నం, నాగరాజు, రమణ పాల్గొన్నారు.

బాధిత కుటుంబాలకు సాయం

తాడేపల్లిగూడెం: కొత్తూరు చెరువులో పడి ప్రాణాలు కోల్పోయిన సంచార జాతులు అప్పసాని కుమారి, అప్పసాని జాన్ కుటుంబాలకు గ్రామస్తులు బుధవారం ఆర్థిక సాయం అందజేశారు. గ్రామస్తులు ఇరు కుటుంబాలకు రూ.1,87,600 నగదుతో పాటు 10 బస్తాల బియ్యం అందజేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచి కూడవల్లి హనుమంతు, ఎంపిటిసి ఉప్పు నరసింహమూర్తి పాల్గొన్నారు.

నెలమూరులో పొలంబడి

పెనుమంట్ర: నెలమూరులో బుధవారం వైఎస్ఆర్ పొలంబడి కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో సాగులో యాజమాన్య పద్ధతులపై ఎఒ మద్దాల జయదుర్గామాధురి రైతులకు వివరించారు. రైతులు ఈ కార్యక్రమంలో పాల్గొని వ్యవసాయంపై మరింత అవగాహన పెంచుకోవాలన్నారు. కార్యక్రమంలో వైసిపి గ్రామ అధ్యక్షుడు కుచ్చర్లపాటి వెంకటపతిరాజు పాల్గొన్నారు.

మహారాజశ్రీ 1st అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో, తణుకు
O.S. 179/2021

Between:
బ్యాంక్ ఆఫ్ బరోడా,
rep. by its మేనేజర్, తణుకు -వాది
1. వేముల సీత, W/o. కృష్ణ, D.No. 4-10, గగ్గిపర్రు ఎలమంచిలి మండలం.
2. పజ్జారి పద్మ, W/o. వెంకటేష్, D.No. 22-5-7, బంగారు చెరువు గట్టు, పాలకొల్లు. -ప్రతివాదులు

ప్రకటన

పై నెంబరు గ్రంథములో ప్రతివాదులు అయిన మీకు ఎన్నిసార్లు సమన్లు పంపినప్పటికినిన్నీ అమలు జరగనందున శ్రీ కోర్టు వారు పేపర్ పబ్లికేషన్ Order వేసియున్నారు. సదరు గ్రంధము **వాయిదా 19-1-2023వ తేదీన వున్నది. కావున మీరిరువురు సదరు తేదీన 10.30 గంIIలకు** శ్రీ కోర్టు వారి ఎదుట హాజరు అయ్యి తమ యొక్క ఆక్షేపణలు తెలుపుకోవల్సినదిగా ఈ ప్రకటన ద్వారా తెలియచేయడమైనది. లేనియెడల సదరు గ్రంధము పరోక్షముగా తీర్మానింప బడునని తెలియచేయడమైనది.

(By the Order of the Court)
తణుకు **O.N.కృష్ణ,** అడ్వకేట్
11-1-2023 తణుకు

IN THE COURT OF THE V JUNIOR CIVIL JUDGE: CITY CIVIL COURT AT: HYDERABAD
O.S. No 1873 of 2020

Between:-
Union Bank of India [A Govt. of India undertaking] [Formerly] Andhra Bank, Credit Card Division, Koti, Hyderabad, rep.by its Sr.Manager&Authorized Officer,
...Plaintiff
And
Smt.Ch.Subba Lakshmi,
...Defendant

To
Smt.Ch.Subba Lakshmi, W/ o.T.Suresh, Aged about 35 years, R/o.H.No.2-2-26, L.R.Pet, 3rd Street, Near Ramalayam, Polakol, West Godavari District, A.P-534260.

Take Notice that the above mentioned Suit is filed against you for recovery of a sum of **Rs.2,69,566-35ps** towards utilization of Credit card. The above mentioned Suit is posted for your appearance on **15-02-2023.**

In case of your failure to attend before the Court on **15-02-2023 at 10-30 A.M.** either in person or through a Counsel the matter will be decided in your absence by setting you exparte.

(BY ORDER OF THE COURT)
T.Bhagya Raju & Associate Advocates, Counsel for the Plaintiff,

Flat No.402, Nirmal Ratna Aprts, Opp: R.S.Brothers, Chandanagar, Gangaram Village, HYDERABAD-50.

పాఠశాలల్లో సంక్రాంతి సంబరాలు

ప్రజాశక్తి - మొగల్తూరు

మొగల్తూరులోని ప్రతిభ ఇంగ్లీష్ మీడియం స్కూల్లో బుధవారం సంక్రాంతి సంబరాలు ఘనంగా నిర్వహించారు. విద్యార్థుల సాంప్రదాయ వస్త్రధారణలతో పాఠశాల ఆవరణ పండగ వాతావరణం నెలకొంది. అనంతరం విద్యార్థినులు రంగవల్లుల పోటీలు, గాలిపటాలు ఎగరవేయడం, ఫుడ్ ఫెస్టివల్ తదితర పోటీలు నిర్వహించారు. విద్యార్థులు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. ఆయా కార్యక్రమాలను పాఠశాల ప్రిన్సిపల్ ఆకన రవిచంద్రన్ పాఠశాల సిబ్బంది పర్యవేక్షించారు.



తణుకు : విజేతలకు బహుమతులు అందజేస్తున్న మంత్రి కారుమూరి

పాలకొల్లు రూరల్ : బుధవారం దిగమర్రు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సంక్రాంతి సంబరాలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా గ్రామ సర్పంచి రాపాక నగేష్ కరుణాకర్ విచ్చేసి మాట్లాడారు. అనంతరం ముగ్గుల పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులను అందజేశారు. కార్యక్రమానికి పాఠశాల ప్రధానోపాధ్యాయుడు షేక్ పీర్ సాహెబ్ అధ్యక్షత వహించారు.



మొగల్తూరు : ప్రతిభ స్కూల్లో ముగ్గులు వేస్తున్న విద్యార్థులు

కార్యక్రమంలో రేపాకా మహేష్ పాల్గొన్నారు.

పెనుగొండ : సంక్రాంతి పండుగ భోగభాగ్యాలను సిరిసంపదలను ఇస్తుందని భాష్యం పాఠశాల ప్రధానోపాధ్యాయుడు వెంకట అప్పారావు అన్నారు. కంబాలవారి వీధిలోని భాష్యం పాఠశాలలో మంగళవారం సంక్రాంతి సంబరాలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జోనల్ ఇన్ఛార్జి ఎ.శ్రీమన్నారాయణరెడ్డి, ప్రిన్సిపల్ ఎన్.వెంకట అప్పారావు పాల్గొన్నారు.

తణుకు : లయన్స్ రీజినల్ ఛైర్ పర్సన్ వావిలాల సరళాదేవి, వెంకటరమేష్ ఆధ్వర్యంలో లయన్స్ క్లబ్లో సంక్రాంతి సంబరాలు బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ముగ్గుల పోటీలు నిర్వహించారు. సాంప్రదాయ పిండి వంటలు ఏర్పాటు చేశారు. గంగిరెద్దుల విన్యాసాలు, భోగి మంటలు, చిన్నారుల విచిత్ర వేషధారణలు ఆకట్టుకున్నాయి. ముఖ్యఅతిథిగా విచ్చేసిన రాష్ట్ర పౌరసరఫలాల శాఖ మంత్రి కారుమూరి వెంకట నాగేశ్వరరావు మాట్లాడుతూ సరళాదేవి ఇటువంటి కార్యక్రమాలు నిర్వహించడం వల్ల అందరికీ స్ఫూర్తిదాయకంగా నిలుస్తున్నారన్నారు. రీజనల్ ఛైర్ పర్సన్ వావిలాల సరళాదేవి మాట్లాడారు. అనంతరం విజేతలకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో డిస్ట్రిక్ట్ గవర్నర్ వికె.పంకజక్షన్, దామెర రంగారావు, గట్టి మాణిక్యాలరావు, కాకరాల వేణు పాల్గొన్నారు.

పాలకొల్లు : పాలకొల్లు వీవర్స్ కాలనీలోని జివిఎస్విఆర్ఎం మున్సిపల్ ప్రాథమిక పాఠశాలలో బుధవారం సంక్రాంతి సంబరాలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు రాయపూడి భవాని ప్రసాద్ మాట్లాడారు. అనంతరం విద్యార్థులకు ముగ్గురు పోటీలు నిర్వహించి వాసవీ క్లబ్ సహకారంతో విద్యార్థులకు బహుమతులు అందజేశారు.

తణుకురూరల్ : ఎస్కెఎస్డి మహిళా కళాశాలలో సంక్రాంతి సంబరాలు ఘనంగా నిర్వహించారు. తొలుత కళాశాల కరస్పాండెంట్ చిట్టూరి సత్యఉషారాణి, కళాశాల ప్రిన్సిపల్ కరుటూరి రామకృష్ణ జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా సత్యఉషారాణి మాట్లాడారు. అనంతరం ఏర్పాటు చేసిన భోగిమంటలు, గొబ్బిళ్లు, విద్యార్థినుల సాంస్కృతిక ప్రదర్శనలు ఎంతగానో అలరించాయి. కళాశాల జాయింట్ సెక్రటరీ చిట్టూరి వెంకట కృష్ణారావు, పాలకవర్గ సభ్యులు చిట్టూరి రీనాసాయి, నందింగం కిషోర్, సుభాషిని పాల్గొన్నారు.

పట్టణంలోని నారాయణ పాఠశాలలో సంక్రాంతి సంబరాలు ఘనంగా నిర్వహించారు. పచ్చని తోరణాలు, రంగవల్లులతో, గంగిరెద్దుల నృత్యాలు, భోగి మంటలతో కనువిందు చేశారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు కె.సత్యనారాయణ మాట్లాడారు. అనంతరం ముగ్గుల పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎజిఎం రామిరెడ్డి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

మహారాజశ్రీ 1st అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో, తణుకు
O.S. 376/2020

Between:
బ్యాంక్ ఆఫ్ బరోడా,
rep. by its మేనేజర్, తణుకు -వాది
మరియు
1. మీసాల సత్యనారాయణ, S/o. రాములు, D.No. 2-136, ముత్యాలమ్మ గుడి వద్ద, కె.సావరం.
2. మీసాల నాగేశ్వరరావు, S/o. సరయ్య, D.No. 2-137, కె.సావరం -ప్రతివాదులు

ప్రకటన

పై నెంబరు గ్రంథములో ప్రతివాదులు అయిన మీకు ఎన్నిసార్లు సమన్లు పంపినప్పటికినిన్నీ అమలు జరగనందున శ్రీ కోర్టు వారు పేపర్ పబ్లికేషన్ Order వేసియున్నారు. సదరు గ్రంధము **వాయిదా 19-1-2023వ తేదీన వున్నది. కావున మీరు సదరు తేదీన 10.30 గంIIలకు** శ్రీ కోర్టు వారి ఎదుట హాజరు అయ్యి తమ యొక్క ఆక్షేపణలు తెలుపుకోవల్సినదిగా ఈ ప్రకటన ద్వారా తెలియచేయడమైనది. లేని యెడల సదరు గ్రంధము పరోక్షముగా తీర్మానింపబడునని తెలియచేయడమైనది.

(By the Order of the Court)
తణుకు **O.N.కృష్ణ,** అడ్వకేట్
11-1-2023 తణుకు

మహారాజశ్రీ 1st అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో, తణుకు
O.S. 385/2020

Between:
బ్యాంక్ ఆఫ్ బరోడా,
rep. by its మేనేజర్, తణుకు -వాది
మరియు
1. ఎం.విజయకుమారి, W/o. డేనియల్, D.No. 14-7-2, మర్లపూడివారి వీధి, తణుకు.
2. ఖండవల్లి ఏసురత్నం, S/o. Not known, అక్కమాంబ టెక్స్టైల్స్, తణుకు.
3. పెచ్చేటి గోపాలం, S/o. వెంకన్న, D.No. 3-162, పాలంగి. -ప్రతివాదులు

ప్రకటన

పై నెంబరు గ్రంథములో ప్రతివాదులు అయిన మీకు ఎన్నిసార్లు సమన్లు పంపినప్పటికినిన్నీ అమలు జరగనందున శ్రీ కోర్టు వారు పేపర్ పబ్లికేషన్ Order వేసియున్నారు. సదరు గ్రంధము **వాయిదా 19-1-2023వ తేదీన వున్నది. కావున మీరు సదరు తేదీన 10.30 గంIIలకు** శ్రీ కోర్టు వారి ఎదుట హాజరు అయ్యి తమ యొక్క ఆక్షేపణలు తెలుపుకోవల్సినదిగా ఈ ప్రకటన ద్వారా తెలియచేయడమైనది. లేని యెడల సదరు గ్రంధము పరోక్షముగా తీర్మానింపబడునని తెలియచేయడమైనది.

(By the Order of the Court)
తణుకు **O.N.కృష్ణ,** అడ్వకేట్
11-1-2023 తణుకు

IN THE COURT OF THE II JUNIOR CIVIL JUDGE: CITY CIVIL COURT AT: HYDERABAD
O.S. No 1673 of 2022

Between:-
Union Bank of India [A Govt. of India undertaking] [Formerly] Andhra Bank, Credit Card Division, Koti, Hyderabad, rep.by its Sr.Manager&Authorized Officer,
...Plaintiff
And
Sri.M.Durga Krishna Varma
...Defendant

To
Sri.M.Durga Krishna Varma, S/ o.Naga Sankaram, Aged about 28 years, Occ:Bisiness, R/o.H.No.23-13, New Lock, Petupalem, West Godavari District, A.P-534281.

Take notice that the above mentioned Suit is filed against you for recovery of a sum of **Rs.2,88,814-45ps** towards utilization of Credit card. The above mentioned Suit is posted for your appearance on **07-02-2023.**

In case of your failure to attend before the Court on **07-02-2023 at 10-30 A.M.** either in person or through a Counsel the matter will be decided in your absence by setting you exparte.

(BY ORDER OF THE COURT)
T.Bhagya Raju & Associate Advocates, Counsel for the Plaintiff,

Flat No.402, Nirmal Ratna Aprts, Opp: R.S.Brothers, Chandanagar, Gangaram Village, HYDERABAD-50.

లక్ష్మీనారాయణ స్వామి ఆలయ సన్నిధిలో..
ఎఎంసి ఛైర్మన్, ఎంపిపి

ప్రజాశక్తి - పాలకొల్లు


పాలకొల్లు అష్టభుజ లక్ష్మీనారాయణ స్వామివారి ఆలయాన్ని బుధవారం ఎఎంసి వైస్ ఛైర్మన్ పొత్తూరి బుచ్చిరాజు, యలమంచిలి ఎంపిపి రావూరి వెంకటరమణ బుజ్జి సందర్శించి స్వామివారి ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. గత నెల రోజులుగా ధనుర్మాసం సందర్భంగా నిత్యాన్నదానం చేయడం యాత్రికుల ప్రశంసలు పొందినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో వారు పాల్గొని యాత్రికులకు వడ్డించారు. ఈ సందర్భంగా ఆలయ ఛైర్మన్ గాదె వెంకన్న, ఇఒ పిటి గోవిందరావును అభినందించారు.



నేతలను సత్కరిస్తున్న ఆలయ అధికారులు

వైభవంగా కుడారై ఉత్సవం

కాళ్ల: కాళ్లకూరు వెంకటేశ్వర స్వామి ఆలయంలో ధనుర్మాస మహోత్సవంలో భాగంగా స్వామి అమ్మవార్లకు, (ఆండాళ్) గోదా అమ్మవారికి కుడారై ఉత్సవాన్ని బుధవారం నిర్వహించారు. అష్టోత్తర శతనామావళి పూజ, తిరుప్పావై సేవా కాలం, కార్యక్రమాలు నిర్వహించారు. 1130 గిన్నెల్లో పాయసాన్ని నింపి స్వామి అమ్మవార్లకు నివేదించారు. పెద్ద ఎత్తున యాత్రికులు, గ్రామస్తులు విచ్చేశారు. వారికి ఎటువంటి అసౌకర్యం కలగకుండా దేవస్థానం ధర్మకర్తల మండల అధ్యక్షులు దండు వెంకట కృష్ణంరాజు, ధర్మకర్తల మండలి సభ్యులు, కార్యనిర్వహణాధికారి చాగంటి సురేష్ నాయుడు తగిన ఏర్పాట్లు చేశారు.



1130 పాయసం గిన్నెలతో ఏర్పాటు చేసిన 2023 ఆకారం

ప్రకటన

మహారాజశ్రీ 4వ అదనపు జిల్లా జడ్జివారి కోర్టులో, తణుకు
ఇ.పి.నెం.266/2020 ఇన్ ఎ.ఆర్.సి.నెం.334/2018

Between :
మెస్సర్స్ శ్రీరామ్ సిటీ యూనియన్ ఫైనాన్స్ లిమిటెడ్, నరసాపురం : ...డి.హెచ్.ఆర్
మరియు
కడలి సంజీవ రావు మరియు ఇతరులు...జె.డి.ఆర్స్
జె.డి.ఆర్-2 :
కడలి జ్యోతి కుమారి, భర్త : సంజీవ రావు, డోర్ నెం.1-31ఎ-4, మూళ్ళలంక గ్రామం, కలిదిండి మండలం, ఏలూరు జిల్లా.

పై నెంబరు గ్రంధములో 2 వ జె.డి.ఆర్ అయిన మీకు ఎన్ని పర్యాయములు నోటీసులు పంపిననూ తీసుకొనక కాలయాపన చేయుచున్నందున శ్రీ కోర్టు వారు మీ హాజరు నిమిత్తం **03-02-2023 తేది నాటికి వాయిదా వేసియున్నారు.** కావున ఆరోజు **ఉదయం గం.10-30 ని.లకు** పై కోర్టు వారి ఎదుట వ్యక్తిగతం కాని, న్యాయవాది ద్వారా గాని హాజరై తగు సంజాయిషీ ఇచ్చుకోగలరు. లేని ఎడల మీ వరోక్షమున తీర్మానించబడును.

వాయిదా తేది.03-02-2023.

(కోర్టు ఉత్తర్వుల ప్రకారం)
ఆత్మకూరి సూర్య వెంకట వర ప్రసాద్
తణుకు, **డి.హెచ్.ఆర్ తరపు న్యాయవాది**
ది.12.01.2023 **తణుకు, సెల్ : 98496 91248**

కలిదిండి గ్రామపంచాయితీ కార్యాలయం
టెండరు ప్రకటన

ఆర్.ఓ.సి. నెం. 02/2023 **తేది.09-01-2023**

కృష్ణా జిల్లా, కలిదిండి మండలం, కలిదిండి గ్రామపంచాయితీ నందు ఈక్రింది పనులు 2023-24 సంIIనకు నిర్వహించుటకు గాను ది. 17-01-2023వ తేదీ మధ్యాహ్నం గంII 12.00లకు సీల్డు టెండర్లు కోరబడుతున్నవి. సదరు టెండర్లను టెండర్లుదారుల సమక్షమున మధ్యాహ్నం గంII 12.30 ని॥లకు తెరవబడును. ఇతర వివరములు కార్యాలయం నందు సంప్రదించవచ్చును.

వ.నెం.	పని వివరము	కావాల్సిన వ్యక్తులు	ధరావత్తు	పని కాలము
1.	పారిశుద్ధ్య పనులు, స్వీపర్లు-6, డ్రైవర్-1	7	రూ.5000/- లేక సాల్వెన్సీ	1-4-2023 నుండి 31-03-2024
2.	కాంట్రాక్టు ఫిట్టరు మరియు ఆఫీసు వర్కు	1	రూ.5000/- లేక సాల్వెన్సీ	1-4-2023 నుండి 31-03-2024
3.	కాంట్రాక్టు వాచ్మెన్ చెరువు కాపలా	1	రూ.5000/- లేక సాల్వెన్సీ	1-4-2023 నుండి 31-03-2024
4.	కాంట్రాక్టు ఎలక్ట్రీషియన్లు ఆఫీసు వర్కు	2	రూ.5000/- లేక సాల్వెన్సీ	1-4-2023 నుండి 31-03-2024
5.	కాంట్రాక్టు ఎలక్ట్రీషియన్ అసిస్టెంట్లు	2	రూ.5000/- లేక సాల్వెన్సీ	1-4-2023 నుండి 31-03-2024

నోట్: 1. పైన తెలిపిన పనులు కాకుండా పంచాయితీకి సంబంధించిన ఇతర పనులు చేయుటకు అంగీకారం తెలుపవలెను. 2. ఈ గ్రామపంచాయితీ నిధుల లభ్యతను బట్టి పేమెంటు ఇవ్వబడును. 3. గతంలో ఈ పంచాయితీలో పని చేసిన వారికి ప్రథమ ప్రాధాన్యత ఇవ్వబడును.

సం/- **శ్రీ ఆర్.వి.ఉదయ్కుమార్**, పంచాయతి కార్యదర్శి, కలిదిండి గ్రామపంచాయితీ
సం/- **శ్రీమతి ఎం.మారుతి ప్రసన్న**, సర్పంచ్, కలిదిండి గ్రామపంచాయితీ